
www.prajasakti.com
ప్రజాశక్తి
బుధవారం 15 ఫిబ్రవరి 2023
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు





కనీస వేతనం

రూ. 26 వేలు ఇవ్వాల్సిందే..!

కలెక్టరేట్ ఎదుట ఆశా వర్కర్ల మహాధర్నా



ధర్నాలో మాట్లాడుతున్న ఎపి అశా వర్కర్స్అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి దుగ్గిరాల అన్నపూర్ణమ్మ

ప్రజాశక్తి-నెల్లూరు:సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ.26 వేలు అందజేయాలని ఎపి ఆశా వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూని యన్ జిల్లా కార్యదర్శి దుగ్గిరాల అన్నపూర్ణమ్మ డిమాండ్ చేశారు. మంగళవారం ఎపి ఆశా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆశాలు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా అన్నపూర్ణమ్మ మాట్లాడుతూ న్యాయస్థానం తీర్పు ప్రకారం ఆశాలకు రూ.26 వేలు కనీస వేతనంగా అందజేయాల్సి ఉండగా, ప్రభుత్వం మాత్రం రూ. 10 వేలు ఇస్తున్నారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గౌరవ వేతనం పేరుతో వారిని శ్రమ దోపిడీకి గురిచేస్తు న్నాయన్నారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఆశాలపై రాజకీయ వేధింపులు అధికమైపోయాయన్నారు. ఈ వేధింపులను అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు తీసుకొని ఆశాలకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కొవిడ్ సమయంలో కరోనా బాధితులకు సేవలందించి తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా, కుటుంబాలను సైతం వదిలేసి ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించారన్నారు. వారి సేవలను గుర్తించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆశాలను ఫ్రంటులైన్ వారియర్స్ గుర్తించినప్పటికీ విధి నిర్వాహణలో కరోనా బారిన పడి మరణించిన ఆశాల కుటుంబాలకు కేంద్రంగాని రాష్ట్రంగాని ఎలాంటి ఆర్థిక సహాయసహకారాలు ఇవ్వలేదన్నారు. జిల్లా అధ్యక్షురాలు కె. విజయలక్ష్మి మాట్లాడుతూ ఆశాలను కార్మికులుగా గుర్తించి. రిటైర్మెంటు బెనిఫిట్స్ ఇవ్వాలని, రూ. 5 లక్షల ఎక్స్ గ్రేషియా అందజేయాలని,ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా రిటైర్మెంటు వయస్సు 62 సంవలకు పెంచాలని డిమాండ్ చేశారు. సి.ఐటియు. జిల్లా అధ్యక్షులు టి.వి.వి. ప్రసాద్ మాట్లాడుతూ ప్రజలకు సేవచేస్తూ ప్రభుత్వనికి ఎంతో మంచిపేరు తెస్తున్న ఆశాలను ప్రభుత్వ నిర్లక్ష్యం చేయడం దారుణమన్నారు. గండిపాళెం పి.హెచ్.సి. ఆశా వర్కర్ జి. శ్రీవాణి జనవరి నెల వేతనం రాలేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఆశాలు చేసే పోరాటానికి సిఐ టియు అండగా ఉంటుందన్నారు. ఎస్ .మధుశోభన,పి.భాగ్యరేఖ, సుజాత, భువనేశ్వరి, ఈ. సు భాషిణి, నారాయణమ్మ, ధనమ్మ, రమణమ్మ, పి.కృష్ణమ్మ, సుజాత పాల్గొన్నారు.

గ్రామ 'జాతర' అనుమతించేనా..!

వైసిపి ప్రభుత్వం, నెల్లూరు రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి మధ్య గ్రామ జాతర వివాదంగా మారనుంది. ఇటీవల వైసిపి నుంచి బయటకొచ్చిన ఎంఎల్ఎను అడుగడుగునా వైసిపి నేతలు, ప్రభుత్వం అడ్డుకుంటుంది. నెల్లూరు ఇరుకళల పరమేశ్వరి అమ్మవారి దేవాలయం గ్రామ జాతరను ఎంఎల్ఎ తన సొంత నిధులతో ఘనంగా నిర్వహించడానికి మూడు నెలల క్రితమే ప్రకటించారు.అందుకు సంబంధించిన ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పుడు వైసిపి నుంచి బయటకు రావడంతో ఈ జాతరను జరపకుండా వైసిపి నేతలు ప్రయత్నాలు చేస్తున్నారు ఆలయ కమిటీ ఎంఎల్ఎకు వ్యతిరేకంగా మారింది. ఇది జరిగితే ఎంఎల్ఎకు మరింత పేరువస్తుందని నిలువరించే పనిలో ఉన్నారు. జాతరకు అనుమతి ఇవ్వాలని ఎంఎల్ఎ దేవాదాయశాఖ కమిషనర్‌కు మంగళవారం లేఖ రాశారు. అధికారికంగా అనుమతి ఇస్తారా లేదా చూడాలి..

- ఎంఎల్ఎ సొంత నిధులతో ఏర్పాటు
- దేవాదాయ కమిషనర్‌కు లేఖ
- అడ్డపడుతోన్న వైసిపి నేతలు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

వైసిపిలో దైవ కార్యక్రమం రాజకీయ రంగు పులుము కుంటుంది. నెల్లూరు రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి నియోజకవర్గ ప్రజలను దగ్గర కావడానికి, దైవ కార్యక్రమాలతోపాటు, సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇది స్వామి కార్యం అయినప్పటికీ స్వకార్యం తీరుతోంది. ఎన్నికల్లో కొంత ప్రయోజనం కలుగుతుందని తెలుస్తోంది. ఇప్పటికే హిందువులను ఆకర్షించడానికి వినాయక చవితి కార్యక్రమాన్ని నెల్లూరు ట్యాంక్ బండ వద్ద ఘనంగా నిర్వహించారు. ముస్లిములకు దగ్గర కాడానికి ప్రపంచ వ్యాపితంగా గుర్తింపు కలిగిన రొట్టెల పండుగ, రంజాన్, ఇతర కార్యక్రమాలతోపాటు, దర్గాలు, మసీదుల నిర్మాణంలోనూ కీలకంగా వ్యవహరించారు. క్రిస్టియన్ల కోసం ఇటీవల క్రిస్టమస్‌ను ఏసి స్టేడియంలో ఘనంగా నిర్వహించారు. అందులో అత్యధిక భాగం సొంత నిధులు ఖర్చుచేస్తున్నారు. ప్రజల్లో మంచి గుర్తింపు తెచ్చుకోవడంతోపాటు, రానున్న ఎన్నికల్లో తనకు కొంత ఉపయోగంగా ఉంటుందని ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నారు. వినాయక చవితి నిర్వహించిన సమయంలో అక్కడకు వచ్చిన గరికిపాటి నరసింహరావు గ్రామ దేవత జాతర నిర్వహించాలని లేదంటే అరిష్టమంటూ చెప్పారు. దీనిని సృష్టిలో పెట్టుకొని జాతర జరిపిస్తానని అప్పట్లో హామీ ఇచ్చారు. ఇరుకళల పరామేశ్వరి



ఇరుకళల పరమేశ్వరి ఆలయం

దేవాలయ ఆలయ కమిటీ కోటంరెడ్డి అనుచరులతో ఏర్పాటు చేశారు. ఇటీవల పార్టీ మారిన తరువాత వారు ఆదాల ప్రభాకర్‌రెడ్డి గ్రూపులో చేరారు.

దేవాదాయ కమిషనర్‌కు లేఖ..!

ఇరుకళల గ్రామ దేవత జాతర నిర్వాహణ కోసం ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి మంగళవారం కమిషనర్‌కు లేఖ రాశారు. 40 సంవత్సరాల నుంచి అమ్మవారికి ఎంటువంటి విశేష నైవేద్యం చేయడం లేదని, తనకు అవకాశం ఇస్తే సొంత నిధులతో ఈనెల 26 నుంచి 28 సమయంలో జాతర మహోత్సవానికి అనుమతి ఇవ్వాలని ఆ లేఖలో కోరారు. ఈ లేఖ ఇప్పుడు చర్చనీయాంశమైంది. కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డికి అనుమతి ఇస్తే ,ఆయన సొంత నిధులతో కార్యక్రమం నిర్వహిస్తే నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో ఆయన ప్రతిష్ట మరింత పెరుగుతుందని భావిస్తున్నారు. ఇప్పటికే ఎంఎల్ఎ జాతర అనుమతిపై మాట్లాడారు. ఇందులోనూ రాజకీయం చేస్తే ప్రజలు సహించరని చెప్పారు. ఇప్పుడు అధికారపార్టీ ఎంఎల్ఎ కాకపోవడంతో అధికారులు అనుమతి ఇస్తారా ? పక్కన పెడతారా ? అనే ఆసక్తి ప్రజల్లో నెలకొంది. ఏం జరుగుతుందో చూడాలి..

జాతరకు 'వైసిపి' అడ్డకట్ట..!

గ్రామ జాతర పేరుతో కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి నియోజకవర్గ ప్రజలను తనవైపు తిప్పుకోడానికి ప్రయత్నాలు చేస్తున్నారని, దీనిని నిర్వహించకుండా చూడడానికి వైసిపి ఇన్‌ఛార్జ్‌లు, నేతలు గట్టిగా పనిచేస్తున్నట్లు తెలిసింది. కోటంరెడ్డి, వైసిపి మధ్య గొడవలతో అనుమతి ఇవ్వాలా లేదా అనే విషయంపై దేవాదాయశాఖ అధికారులు మల్లగుల్లాలు పడుతున్నట్లు తెలుస్తోంది. అలయ కమిటీతోపాటు, వైసిపి నేతలు ఎక్కువ మంది ఎంఎల్ఎకు వ్యతిరేకంగా ఉన్నారు.ఇలాంటి సమయంలో ప్రభుత్వం అనుమతి ఇస్తే, పార్టీ ఇమేజ్ తగ్గడంతోపాటు, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఇమేజ్ పెరుగుతుందని ఆపార్టీ నేతలంటున్నారు. ఇప్పుడు జాతర జరపాల్సిన అవసరం లేదంటున్నారు కొందరు నేతలు. ఇలాంటి సమయంలో అనుమతి ఇవ్వకుండా అధికారులపై ఒత్తిడి తెస్తున్నట్లు తెలుస్తోంది. ఏం జరుగుతుందోననే టెన్షన్ నెలకొంది. రాజకీయ సుడిగుండలో ఈ వివాదం మరో పెద్ద అఘాతానికి తెరలేపనున్నట్లు తెలుస్తోంది. ఒక వేళ అనుమతి ఇచ్చినా ఎవరి సహకారం లేకుండా దానిని విఫలం చేయడానికి మరో ఆలోచనలో ఉన్నట్లు సమాచారం. ఏం జరుగుతుందో చూడాలి.



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న విఆర్ఎలు

విఆర్ఎల ధర్నా

కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని డిమాండ్

ప్రజాశక్తి-నెల్లూరు

గ్రామ రెవెన్యూ సహాయకుల (విఆర్ఎలు)కు కనీస వేతనం 26,000 ఇవ్వాలని, అర్హులందరికీ ఉద్యోగోన్నతి కల్పించాలని, నామినీలుగా పని చేస్తున్న వారిని విఆర్ఎలుగా గుర్తించాలని, ఫేస్ యాప్ హాజరు, బయోమెట్రిక్ నుంచి మినహాయించాలని ఏపి గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం డిమాండ్ చేసింది. మంగళవారం నగరంలోని కలెక్టరేట్ ఎదుట విఆర్ఎలు ధర్నా చేపట్టారు. అనంతరం కలెక్టరేట్ పరిపాలనాధికారిని కలిసి తమ వినతి పత్రం అందజేశారు. ఆ సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడు కె. పెంచల నరసయ్య మాట్లాడుతూ గ్రామ రెవెన్యూ సహాయకులకు గతంలో ప్రతిపక్షనేతగా ఉన్న ప్రస్తుత ముఖ్యమంత్రి తాను అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లోనే జీతాలు పెంచుతామని, ఇతర సమస్యలు పరిష్కారం చేస్తానంటూ ఆర్భాటంగా హామీలు ఇచ్చారన్నారు. అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు కావస్తున్నా ఇప్పటి వరకూ అమలు చేయలేదన్నారు. గతంలో పోరాడి సాధించుకున్న డిఎను తిరిగి జమ చేయాల న్నారు. జిఒ ఇచ్చి, బలవంతంగా ఒక్కో విఆర్ఎ దగ్గర దాదాపు రూ.12 వేలను ప్రభుత్వం వసూలు చేసిందన్నారు. ఇప్పటి వరకు విఆర్ఏలకు అందుతున్న సంక్షేమ పథకాలను ప్రభుత్వం రద్దు చేసిందన్నారు.. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి గ్రామ రెవెన్యూ సహాయకుల (విఆర్ఎ) ల సమస్యలు పరిష్కరించాలని కోరారు. గౌస్ బాషా, నారయ్య, కోదండమ్, సీతమ్మ, రాములు, భాస్కర్, అంకయ్య తదితరులు పాల్గొన్నారు .

వైసిపి నేతకు కత్తిపోట్లు

బారాషాహిద్ దర్గా ప్రాంతంలో ఉద్రిక్తత

ప్రజాశక్తి-నెల్లూరు:

నగరంలోని బారాషాహిద్ దర్గా ప్రాంతంలో రెండు గ్రూపుల ముస్లిం నేతల మధ్య వాగ్వివాదం చోటు చేసుకుంది. మంగళవారం సాయంత్రం దర్గా ప్రాంతానికి చేరుకున్న ఆ గ్రూపుల ముస్లిం నేతల మధ్య వివిధ రాజకీయ అంశాలకు సంబంధించిన సంభాషణలు చోటు చేసుకున్నాయి. ఒక్కసారిగా ఆ గ్రూపుల మధ్య వాగ్వివాదం తారా స్థాయికి చేరుకుంది. ఒకరిని మరొకరు తోసుకుంటున్న తరుణంలో వైసిపికి చెందిన ముస్లిం నేత సమీర్ ఖాన్ కత్తిపోట్లకు గురైనట్లు ఆయన సహచరులు గుర్తించారు. వెంటనే హుటా హుటిన వైద్య చికిత్సల నిమిత్తం జిజిహెచ్‌కి తరలించారు. సమాచారం తెలుసుకున్న నగర ఎంఎల్ఎ డాక్టర్ పి.అనిల్‌కుమార్ యాదవ్ తన క్యాంపు కార్యాలయం నుంచి హుటాహుటిన జిజిహెచ్‌కి చేరుకున్నారు. తీవ్రగాయాలతో బాధపడుతున్న సమీర్‌ఖాన్‌కు మెరుగైన చికిత్స అందజేసేందుకు అపోలో వైద్యశాలకు తరలించే ఏర్పాటు చేశారు.అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. మతాన్ని అడ్డుపెట్టుకొని రాజకీయం చేసే చిల్లర వ్యక్తుల గురించి పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. ధైర్యంగా ఉండాలన్నారు. కత్తిపోటుకు గురైన సమీర్‌ఖాన్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు.

బంగారు వ్యాపారులకు టోకరా

పోలీసులకు బాధితులు ఫిర్యాదు

ప్రజాశక్తి-నెల్లూరు : 20 కిలో బంగారంతో నగరంలోని చిన్న బజారుకు చెందిన చెందిన కిరణ్ అనే బంగారు ఆభరణాలు తయారు చేసే వ్యక్తి తన తోటి వ్యాపారులతో నమ్మకంగా వ్యవ హరి స్తుండే వాడు.ఈ క్రమంలో తోటి బంగారు వ్యాపారులనుంచి ఆభరణాల తయారు చేసేందుకు 20 కేజీల బంగారం, తన వ్యాపారాభివృద్ధి కోసం పలువురు నుంచి భారీగా నగదు రుణం తీసుకున్నాడు. ఆరోజు రోజు నుంచి కిరణ్ కంటికి కనిపించకపోవడంతో వ్యాపారులు విచారించారు.నాలుగు రోజుల కిందట చిన్న బజారులోని దుకాణం మూసివేసి ఉండటం, ఇంటికి తాళాం వేసి ఉందన్న సమాచారం తెలుసుకున్న వ్యాపారస్తులు సంతపేట పోలీసు స్టేషన్‌కు పరుగులు తీశారు. బాధితుల నుంచి ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. నాలుగు రోజుల కిందట కిరణ్ తన కుటుంబ సభ్యులతో కలిసి ఓ గుర్తు తెలియని కారులో వెళ్లినట్లు సిసి కెమోరాల పుటేజీ పరిశీలనలో గుర్తించినట్లు తెలిపారు.

సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : కాకాణి



ప్రజాశక్తి - వెంకటాచలం : ప్రజా సంక్షేమం, అభివద్ధే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తున్నదని మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. మండలం లోని, ఇసుక పాలెం గ్రామంలో మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రతి గడపకు వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరించారు. ఉప ఎంపీపీ కోదండరామిరెడ్డి మాజీ జడ్పిటిసి మందల వెంకట శేషయ్య ఎంపీపీ మందా కవిత, సర్పంచ్ లు అడపాల ఏడుకొండలు కడివేటి శివ, మాజీ జెడ్పిటిసి మందల వెంకట శేషయ్య , ఎంపీటీసీలు శివారెడ్డి రఘునందన్ రెడ్డి ఉన్నారు.

విరాళం అందజేత

ప్రజాశక్తి -కందుకూరు :కందుకూరులోని అంకమ్మ తల్లి ఆలయ పునర్నిర్మాణం భక్తులు విరాళాలు అందజేస్తు న్నారు. ఈ నేపథ్యంలో అమ్మవారి పాదాల చెంత ఉంచే సువర్ణ యంత్రానికి ముక్కాల విజయరామకష్ణ ధనుష్ పుట్టినరోజు సందర్భంగా ముక్కాల బాలాజీ సింగయ్య భార్య నీలిమ, కుమారులు విజయరామకష్ణ ధనుష్,సాయి జయంత్‌లు ఒక గ్రాము బంగారానికి రూ.5821లు విరాళంగా ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు ఎనిమి రెడ్డి వెంకటరెడ్డికి అందజేశారు. నిర్మాణ కమిటీ సభ్యులు తల్లపనేని వెంకటేశ్వర్లు, కొడాలి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

అమర జవానులకు నివాళి

ప్రజాశక్తి -కందుకూరు :స్థానిక టిఆర్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం విద్యార్థులు దేశం కోసం పనిచేస్తూ అసువులు బాసిన అమర జవానులకు కళాశాల విద్యార్థులు నివాళులర్పించారు. అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

మానవ హక్కుల పరిరక్షణకు కృషి

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :మానవ హక్కులను పరిరక్షణకు కృషి చేస్తామని హ్యూమన్ రైట్స్ కంజర్వేషన్ కమిషన్ ఇండియా (హెచ్ఆర్సీసిఐ) రీజనల్ చైర్మన్ లక్ష్మణ్ సింగ్ పేర్కొన్నారు. యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా పర్యటన ముగించుకొని వచ్చిన సందర్భంగా ఆయన మంగళవారం తోటపల్లిగూడూరులో లక్ష్మణ్ సింగ్ పర్యటించారు. హెచ్ఆర్సీసిఐ మండల చైర్మన్ ఎంబేటీ వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో లక్ష్మణ్ సింగ్ పాల్గొని మాట్లాడారు. లక్ష్మణ్ సింగ్ ను రీజనల్ మహిళా చైర్ పర్సన్ పల్లం సౌభాగ్య, సెక్రటరీ పల్లం పెంచలయ్య, ఎంబేటీ వెంకటేశ్వర్లు తదితరులు సత్కరించారు.

'యువగళం' పాదయాత్రలో 'ఇంటూరి'

ప్రజాశక్తి -కందుకూరు :టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 19వ రోజు మంగళవారం తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గంలో కొనసాగింది. కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావుతో పాటు నియోజక వర్గంలోని పలు మండ లాలకు చెందిన 20 మందికి పైగా టిడిపి నాయకులు, కార్యకర్తలు వరుసగా మూడవ రోజు పాదయాత్రలో పాల్గొన్నారు. తొలుత పార్టీ అధికార ప్రతినిధి జీవి రెడ్డితో కలిసి ఇంటూరి నాగేశ్వరరావు మీడియాతో మాట్లాడారు. పాదయాత్రలో లోకేష్ అడుగుతున్న ప్రశ్నలకు సమాధానం చెప్పలేక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డితో పాటు మంత్రులు, ఇతర నాయకులు ఎదురుదాడికి దిగుతున్నారని విమర్శించారు.



లోకేష్‌తో కలిసి పాదయాత్రలో నడుస్తున్న ఇంటూరి నాగేశ్వరరావు

మినుముల కొనుగోళ్లు ప్రారంభం

ప్రజాశక్తి -కందుకూరు

రైతులు తమ వద్ద ఉన్న మినుములను కందుకూరు మార్కెట్ యార్డులో ఉన్న కొనుగోలు కేంద్రంలో అమ్ముకుని లాభాలు పొందాలని నెల్లూరు జిల్లా మార్క్ ఫెడ్ మేనేజర్ పవన్ కుమార్ కోరారు. మంగళవారం రైతుల నుంచి మినుములు కొనుగోళ్లను ప్రారంభించినట్లు ఆయన విలేకర్లకు చెప్పారు. జిల్లాలో 21 వేల ఎకరాలలో మినుము సాగు చేశారని చెప్పారు. కందుకూరు నియోజకవర్గంలోని కందుకూరు, లింగసముద్రం, వలేటివారిపాలెం మండ లాల్లో ఎనిమిది వేల ఎకరాల్లో మినుము సాగు చేశారన్నారు. 3 వేల మంది రైతులు పంటను సాగు చేశారన్నారు. నాణ్యమైన మినుములను మార్క్‌ఫెడ్ కొనుగోలు కేంద్రంలో రూ.6600కు కొనుగోలు చేస్తామని తెలిపారు. క్వాలిటీ లేని మినుములను కొనుగోలు చేయమని తెలిపారు. కొనుగోలు కేంద్రంలో మినుములు విక్రయించేందుకు రైతులు తప్పనిసరిగా ఆర్‌బికెలో విధిగా ఈక్రాప్ కాపు బుక్ ఉండాలన్నారు. బయట దళారులకు తక్కువ ధరలకు మినుములు ఇచ్చి నష్టపోయే దానికంటే నాణ్యమైన మినుములను తీసుకొచ్చి కేంద్రంలో అమ్ముకోవడం ద్వారా గిట్టుబాటు ధర లభిస్తుందని ఆయన చెప్పారు. విక్రయించిన 15 రోజుల్లోనే రైతు ఖాతాలో డబ్బులు జమ చేస్తామన్నారు. ఇటీవల వచ్చిన తుఫాను కారణంగా దెబ్బతిన్న మినుములు కొనుగోలు విషయమై ప్రశ్నించగా ప్రభుత్వం నుండి తమకు ఎలాంటి అనుమతి రాలేదని వస్తే కొనుగోలు చేయడానికి ప్రయత్నిస్తామని తెలిపారు. క్వింటాకి రూ.1100 నష్టపరిహారం కింద ఇస్తే బాగుంటుందని ప్రతిపాదన మార్క్‌ఫెడ్ చేసి ప్రభుత్వానికి పంపిందన్నారు. ప్రభుత్వ నిర్ణయం మేరకు చర్యలు ఉంటాయని తెలిపారు.



మాట్లాడుతున్న మార్క్‌ఫెడ్ డిఎం పవన్ కుమార్

వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలి

విద్యుత్ శాఖ ఎస్ఇ వెంకటసుబ్బయ్య

ప్రజాశక్తి-నెల్లూరు :విద్యుత్ బిల్లు బకాయిలు ఉన్నారంటూ వినియోగదారుల సెల్‌ఫోన్‌కు సందేశం పంపించి నగదు దోచుకునే ఆన్ లైన్ ముఠాలు అధికమై_య్యాని, వినియోగదారులు అప్రమత్తంగా వ్యవహరించాలని విద్యుత్ శాఖ పర్యవేక్షక ఇంజనీర్ బి.వెంకట సుబ్బయ్య హెచ్చరిం చారు. మంగళవారం ఆయన ఇక్కడ విలేకర్లతో మాట్లాడారు. ఆన్‌లైన్ మోసాలకు పాల్పడేవారు ప్రథమంగా వినియోగదారుడి సెల్‌ఫోన్‌కు విద్యుత్ శాఖకు బిల్లు బకాయి ఉందని, అందువల్ల 'మీ సర్వీసు కట్ చేస్తున్నట్లు సందేశం పంపిస్తారన్నారు. దానిపై మీద మీకు ఎటువంటి అనుమానం, సందేహం ఉన్నా విద్యుత్తు శాఖ అధికారికి ఫోన్ చేసి మాట్లాడుకోవాలంటూ ఒక నెంబర్ పేర్కొంటారన్నారు. నిజానికి వినియోగదారులు విద్యుత్ బిల్లు చెల్లించి ఉన్నప్పటికీ ఇటువంటి ఎస్ఎంఎస్ రావడంతో సహజంగా ఆందోళనకు గురికావడం సహజమన్నారు. వెంటనే ఎస్ఎంఎస్ లో ఉన్న ఫోన్ నెంబర్ కు ఫోన్ చేస్తాం అవతల వ్యక్తి ఎలక్ట్రిసిటీ అధికారిగా పరిచయం చేసుకుంటారన్నారు. మాటల మధ్యలో మీరు భయపడాల్సిన అవసరం లేదని, మీ మొబైల్ నెంబర్‌కు ఒక ఆన్ లైన్ లింక్ పంపిస్తున్నామని ఆ లింకు ద్వారా బిల్లు చెల్లించవచ్చునని నమ్మకంగా చెబుతారన్నారు. విద్యుత్ సరఫరా ఎక్కడ నిలిచిపోతుందో అన్న భయంతో వినియోగదారులు ఆ లింకును క్లిక్ చేసి డబ్బులు చెల్లిస్తు న్నారన్నారు. వినియోగదారులు చెల్లించిన నగదు సైబర్ నేరగాళ్లు అకౌంట్‌లో జమకావడంతోపాటు వెనువెంటనే వినియోగదారుడికి చెందిన బ్యాంకు ఖాతాలోని నగదు ఖాళీ అవుతుందన్నారు. ఈ విషయం వినియోగదారుడి బ్యాంకు ఖాతా నుంచి నగదు కట్ అయిన తరువాత సదరు బ్యాంకు నుంచి సెల్‌ఫోన్‌కు ఎస్ఎంఎస్ వస్తేకాని తెలిసే అవకాశం ఉండదన్నారు. ఇంత జరిగిన తర్వాత బ్యాంకుకు పోయి ఫిర్యాదు చేసిన పోలీసులకు ఫిర్యాదు చేసిన ఏమి చేయలేని పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ఈ నేపథ్యంలో వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలన్నారు.



మాట్లాడుతున్న ఎస్ఇ వెంకటసుబ్బయ్య

ప్రభుత్వ భూములను పరిరక్షించండి : మానుగుంట

ప్రజాశక్తి - లింగసముద్రం: మండలంలో యథేచ్ఛగా ప్రభుత్వ భూములను ఆక్రమించుకొని, సాగు చేసుకుంటున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఎంఎల్ఎ మానుగుంట మహీధర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఆయన మండలంలో జరుగుతున్న ప్రభుత్వ భూముల ఆక్రమణల గురించి తహశీల్దార్ సుధాకర్‌రావుతో చర్చించారు. పెదపవని, ముత్యాలపాడు, మొగిలిచర్ల, ఆర్.ఆర్ పాలెం, మేదరమిట్లపాలెం గ్రామాలతో పాటు మరికొని గ్రామాల్లో సమస్యలు ఎక్కువుగా ఉన్నాయన్నారు. ఆయా గ్రామాలల్లోనే ప్రభుత్వ భూములు ఎక్కువ ఆక్రమణలకు గురైయాయన్నారు.రెవెన్యూ రికార్డులను తారుమారు చేసి ఆన్‌లైన్‌లో ఎక్కించుకున్నారని చెప్పారు. అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇన్‌చార్జి ఎంపిడిఓ చంద్రసేన్,ఆర్ఐ హనుమాయమ్మ,మండల వైసిపి కన్వీనర్ పిచ్చపాటి తిరుపతిరెడ్డి,ఎంపిటిసి సభ్యులు వెన్నపూస కృష్ణరెడ్డి,వైసిపి నాయకులు వంకాయలపాటి వెంకటేశ్వర్లు,వెన్నపూస బ్రహ్మరెడ్డి ఉన్నారు.



రెవెన్యూ సమస్యలపై చర్చిస్తున్న ఎంఎల్ఎ మహీధర్‌రెడ్డి

పోలేరమ్మకు పొంగళ్లు

ప్రజాశక్తి -పొదలకూరు :పొదలకూరు, చిట్టేపల్లి, లింగంపల్లి గ్రామదేవత పోలేరమ్మ తల్లికి పొంగళ్ల కార్యక్రమాన్ని ఆయా గ్రామస్తులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. మాజీ ఎంఎల్ఎ కొమ్మి. లక్ష్మయ్యనాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అన్నదానం చేశారు.

సైకిల్ తొక్కితే ఆరోగ్యం..

ప్రజాశక్తి -కందుకూరు:ప్రతిరోజు సైకిల్ తొక్కడం వల్ల శారీరక బరువు తగ్గటమే కాక క్యాన్సర్ వ్యాధిని, గుండె జబ్బులను నివారించవచ్చని జిల్లా ఉపవైద్యా ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రియంవద పేర్కొన్నారు. మంగళవారం మాచవరంలో ఆయుష్మాన్ భారత్ హెల్త్ వెల్‌నెసే సెంటర్ మేరా కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సైకిల్ ర్యాలీలో పాల్గొన్న సందర్భంగా ఆమె మాట్లాడారు. మాచవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ జివేదియా భాను ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సైకిల్ ర్యాలీలో హెచ్ఈవో ప్రసాద్ రావు, సూపర్‌వైజర్ బాషా, హెల్త్ అసిస్టెంట్ సుధాకర్, ఎఎన్‌యంలు పాల్గొన్నారు.



కందుకూరులో...

గుడ్లూరు : ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ యోగ సైకిల్ ర్యాలీ నిరంతరం చేయడం వల్ల ఆరోగ్యం పదిలంగా ఉంటు ందని వైద్యాధికారి డాక్టర్ మారుతీ రావు వైద్య అధికారిని సాయి ప్రియాంక అన్నారు. కేంద్రం ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్ కార్యక్రమంలో భాగంగా స్థానిక వైద్య ఆరోగ్య కేంద్రంలో మండలంలో ఉన్న 16 సచివాలయ కేంద్రాల పరిధిలో వైద్య అధికారుల పర్యవేక్షణలో ఈ యోగా సైకిల్ ర్యాలీ కార్యక్రమాలు మంగళవారం నిర్వహించారు. ఆశా వర్కర్లు ,వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

తోటపల్లిగూడూరు : పిల్లల కోసం సైకిల్ తొక్కడం వల్ల అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు వనగూరుతాయనిమండలం వరిగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి, డాక్టర్ డి. నరసింహా రావ్ వెల్లడించారు. మంగళవారం తోటపల్లిగూడూరు హైస్కూల్ లో సైకిల్ ఫర్ హెల్త్ ప్రోగ్రామ్ జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ నరసింహా రావ్ మాట్లాడారు. విద్యార్థులతో ర్యాలీ చేపట్టారు.

'మామిడి'కి నల్ల తెగులు



మామిడి పూతకు పట్టిన నల్ల తెగులు దృశ్యం

ఆందోళనలో రైతులు

ప్రజాశక్తి -గుడ్లూరు : మామిడి పూతపై నల్ల తెగులు పట్టడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. సుమారు 600 నుంచి 800 ఎకరాల్లో మామిడి సాగులో ఉంది. నవంబర్, డిసెంబర్లో రావాల్సిన మామిడి పూత జనవరి నుంచి ప్రారంభమైంది. తొలి దశలో ఆశాజనకంగా ఉన్నా నల్ల తెగులు సోకడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో పడ్డారు. పూత నల్లగా ఉందని రైతు గొర్ల మల్లికార్జున తదితరులు తెలిపారు. నివారణకు ఎన్ని రకాల మందులు పిచికారీ చేసిన ఫలితం కనిపించడం లేదని ఆవేదన వ్యక్తం తెలిపారు. తొలి దశ పూత ఆశా జనికంగా ఉండడంతో కవులు రైతులు తోటలు ముందుగానే కొనుగోలు చేశారు. డబ్బులు చెల్లించి మామిడి చెట్లను సంరక్షిస్తున్నారు. మామిడి పూత పై అనూహ్యంగా నల్ల మచ్చ తెగులు ఉండడంతో అధికారులు సూచనల మేరకు పలు రకాల మందులు పిచికారి చేశారు.తగ్గకపోగా మరింత విజంభించడం ఆందోళన కలిగి స్తుందని మామిడి రైతులు తెలిపారు. చిన్నలాటరపీ, నరసాపురం, మొగళ్లూరు తదితర గ్రామాల్లో మామిడి పూత తాజాగా పూస్తుందని మామిడి సాగు రైతులు తెలిపారు. ఫిబ్రవరి నెల ఆఖరి వరకు కొన్ని తోటల్లో మామిడి పూత వచ్చే అవకాశాలు ఉన్నాయని, ఆ పూతనైనా కాపాడుకోవాలని రైతులు ప్రయత్నిస్తున్నారు. ఉద్యానవన శాఖ అధికారులు స్పందించి నల్ల మచ్చ తెగుళ్ల నివారణకి వెంటనే సూచనలు ఇవ్వాలని మండల మామిడి సాగు రైతులు కోరుతున్నారు.



నల్ల మచ్చ తెగులు నివారణకి మందులు పిచికారి చేస్తున్న కౌలు రైతులు

రాష్ట్రంలో ప్రజలకు రక్షణ కరువు

ప్రజాశక్తి-కావలి

రాష్ట్రంలో ప్రజల ధన, మాన, ప్రానాలకు రక్షణ లేకుండా పోయిందని కావలి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బానాయుడు పేర్కొన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో పత్రికా విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి "జగనాసుర రక్తచరిత్ర"ను వెల్లడించారు. వై.ఎస్.వివేకానందరెడ్డిని అతి క్రూరంగా గొడ్డలితో నరికి హత్య చేసిన సంఘటన జరిగి నాలుగు సంవత్సరాల కాలమైనా ఇప్పటికీ నిందితులను ఎందుకు శిక్షించలేదో అర్థం కావడంలేదన్నారు. వివేకా హత్య జరిగిన రాత్రి మూడు గంటల సమయంలో పిఎ నవీన్ సమక్షంలో సిఎం, ఆయన భార్య, అవినాష్ రెడ్డితో మాట్లాడింది వాస్తవమా.. కాదా.. అని ప్రశ్నించారు. సిఎంలో నిజాయతీ ఉంటే కాల్ డేటాను బయటపెట్టాలని డిమాండ్ చేశారు. ఈ హత్యా రాజకీయాలు పోవాలంటే నారా చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావాలని ప్రజలకు పిలుపునిచ్చారు. అదేవిధంగా కావలి ఆర్‌డిఒ, కావలి మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్‌గా కొనసాగుతూ సోమవారం మాట్లాడిన మాటలు వాస్తవంగా ఉన్నాయని, ఇప్పటివరకు కావలి ఎటువంటి అభివృద్ధి నోచుకోలేదని ఒప్పుకున్నందుకు వారిని మెచ్చుకున్నారని తెలిపారు. ఇప్పటికైనా అభివృద్ధిలో కుంటుపడిన కావలి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో సాగించేందుకు కృషి చేయాలని సూచించారు. కావలి మున్సిపల్ కమిషనర్ రూ.15 కోట్లు దండి ఎవరికి ఇచ్చారో చెప్పాలని ప్రశ్నించారు. ఒక సామాన్యుడు తుమ్మలపెంట రోడ్డు గురించి సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టినందుకు గానూ అతనిని పోలీసులు అరెస్టు చేసి రోజంతా కస్టడీలో ఉంచడం దారుణమైన చర్యగా పేర్కొన్నారు. కావలి పట్టణంలో ఎక్కడో ఒకచోట దోమల మందు చల్లి పట్టణమంతా శస్యశ్యామలంగా ఉందనడం ఎంఎల్‌ఎ విజ్ఞతకే నిదర్శనమన్నారు. ఇప్పటికైనా పట్టణంలో ఉన్న అపరిశుభ్రతపై దృష్టి సారించి కావలికి కొంతైనా మంచి చేయమని ఎంఎల్‌ఎను కోరారు. సమావేశంలో రాష్ట్ర పార్టీ కార్యదర్శి మొగిలి కల్లయ్య, జిల్లా ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్ర, పట్టణ ఉపాధ్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, జిల్లా రైతు విభాగం ఉపాధ్యక్షులు బొట్లగుంట శ్రీహరి నాయుడు, రాష్ట్ర మైనారిటీ విభాగం కార్యనిర్వాక కార్యదర్శి షేక్ మస్తాన్, కార్యదర్శి ఖాదర్‌బాషా, రాష్ట్ర బిసి సెల్ అధికార ప్రతినిధి బాల గురుస్వామి, రాష్ట్ర వాణిజ్య విభాగం అధికార ప్రతినిధి తటవర్తి వాసు, నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షులు గుంటుపల్లి రాజ్ కుమార్ చౌదరి, పట్టణ రైతు విభాగం అధ్యక్షులు చిట్టబత్తిన మాల్యాద్రి తదితరులున్నారు.


మాట్లాడుతున్న మాలేపాటి సుబ్బానాయుడు

ఉత్సాహంగా జెవివి వక్తృత్వ పోటీలు

ప్రజాశక్తి-కావలి

జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక రెడ్‌క్రాస్ భవనంలో మంగళవారం వక్తృత్వ పోటీలో ఉత్సాహంగా పాల్గొన్న 19 పాఠశాలల నుండి 100 మంది విద్యార్థులు పాల్గొన్నారు. జాతీయసైన్స్ దినోత్సవ పోటీలలో భాగంగా మంగళవారం 'శాస్త్రీయ దృక్పథం మానవ ప్రగతికి సోపానం' అనే అంశంపై జూనియర్లకు- 'విజ్ఞాన శాస్త్రపరంగా మానవుడు దాటిన మైలురాళ్ల-సాధించిన విజయాలు' అంశంపై సీనియర్లకు వక్తృత్వ పోటీలు నిర్వహించారు. వేదిక గౌరవాధ్యక్షులు డాక్టర్ బి.రవికుమార్ నేటి పోటీని తమ సందేశంతో ప్రారంభించారు. తరతరాలుగా మానవ ప్రగతి లో విజ్ఞానశాస్త్రం పోషించిన పాత్రను వివరించి, మూఢవిశ్వాసాలకు వ్యతిరేకంగా శాస్త్రీయ దృక్పథం పెంపెందేందుకే ఈ పోటీలను వేదిక నిర్వహిస్తుందన్నారు. 47 మంది జూనియర్లు, 53 మంది సీనియర్లు 19 పాఠశాలల నుండి పాల్గొన్నారని సెక్రటరీ హరనాథ్ తెలిపారు. న్యాయనిర్ణేతలు ఇచ్చిన మార్కుల ఆధారంగా విజేతలను గెలుపొందిన పాఠశాలలకు తెలుపు తామని, విద్యార్థుల్లో సామాజిక పరిజ్ఞానం కొరవడటం పోటీలో వారు మాట్లాడిన విధానం తెలియజేసిందని, బుకిష్, నాలెడ్జ్-బట్టీయం విధానాలు శాస్త్రీయతను పెంచవనీ 'చెకుముకి' వంటి పుస్తకాలను, విస్తార విస్తృత పఠనాలను విద్యార్థులు అలవరచుకునేలా తల్లితండ్రులు ఉపాధ్యాయులు అలవాటు చేస్తేనే ప్రతిభా వంతులు అవుతారని సి.శారద, ఖాదర్ బాషా, హరినారపరెడ్డి, కార్యక్రమంలో పాల్గొన్న జన విజ్ఞాన వేదిక బాధ్యులు ఎ.రమణయ్య, వెంక య్య, తదితరులు తెలియజేశారు. బుధవారం 9.30 గంటలకు 'కాలుష్యకారకాల నివారణ ఆరోగ్యకర జీవనానికి మూలం' అనే అంశంపై సీనియర్లకు, మతంకన్నా మానవత్వం మిన్న అంశంపై జూనియర్లకు చిత్రలేఖన పోటీ ఉంటు ందని, విద్యార్థులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.



వక్తృత్వపోటీల్లో మాట్లాడుతున్న విద్యార్థిని

కేన్సర్ నివారణకు సైకిల్ ర్యాలీ

ప్రజాశక్తి-ఉదయగిరి

ఆజాదీ కా అమృత్ మహోత్సవం లో భాగంగా గండిపాలెం ఆయుష్మాన్ భారత్ - హెల్త్ వెల్నెస్ ఆరోగ్య సిబ్బంది కేన్సర్ నివారణకు సైకిల్ తొక్కడం వల్ల కలిగే ప్రయోజనాలు ప్రజలకు అవగాహన కలిగించడానికి సైకిల్ ర్యాలీని నిర్వహించారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ హైస్కూల్ నుండి బస్టాండ్ సెంటర్ వరకు గండిపాలెం ప్రాథమిక ఆరోగ్య విద్యాధికారి కె.వెంకట సుబ్బయ్య ర్యాలీలో పాల్గొని ఆయన మాట్లాడారు. ప్రతిరోజు సైకిల్ తొక్కుట వల్ల కేన్సర్ నివారణకు అనేక ప్రయోజనాలు చేకూరుతాయని ఆరోగ్యకరమైన శరీర బరువు ఒత్తిడిని తగ్గించుకోవడం రక్తపోటును నివారించడానికి ఉత్సాహంగా ఉల్లాసంగా ఉండటానికి సుఖ నిద్రకు అధిక కేలరీలు తగ్గుముఖంతో సంపూర్ణ ఆరోగ్యంగా ఉండవచ్చని తెలిపారు. అదేవిధంగా ప్రతినెలా 14న ఆరోగ్య విషయాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. మానసిక ప్రశాంతత కోసం హెల్త్ వెల్నెస్ సెంటర్‌లో యోగా, మెడిటేషన్ నిర్వహిస్తారని తెలిపారు. కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గౌస్‌బాషా, ఎంపిహెచ్ఎస్ టివి ఎంఎల్‌హెచ్‌పి బి.వెంకటేశ్వర్లు, నాగార్జున, రామా రావు, ఎంపిహెచ్ఎస్ జి.శ్రీనివాసులు రబ్బాని, ఎఎన్ఎంలు స్వాతి, నూర్జహాన్, ఆశా కార్యకర్తలు శ్రీదేవి, లక్ష్మి, అంకమ్మ, సలోమ్, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సంగం : ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా మండల వైద్యాధికారి డాక్టర్ ప్రతిమ కేన్సర్‌పై అవగాహన కల్పిస్తూ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఇందులో భాగంగా వైద్య సిబ్బంది, గ్రామస్తులు, విద్యార్థులు సైకిల్ తొక్కుతూ స్థానిక హై స్కూల్ నుండి బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. క్యాన్సర్ నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గూర్చి ప్లకార్డులు చేతబట్టి నినాదాలు చేశారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్లు జలీల్ అహ్మద్, వసంతమ్మ, ప్రమీలమ్మ, ఆరోగ్య, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రజాశక్తి-అల్లూరు : కేన్సర్‌ను జయించాలంటే శారీరక శ్రమ దృఢత్వం చాలా అవసరమని కావలి డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్ఒ బ్రిజిత పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని ఇస్కపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సబ్ సెంటర్-2లో ఆయుష్మాన్ భారత్ హెల్త్ అండ్ వెల్‌నెస్ హెల్త్ మేళా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేన్సర్‌కు సంబంధించి ముఖ్యంగా 6 సూచనలను ప్రజలకు క్షుణ్ణంగా వివరించారు. ప్రధానంగా యోగా లాంటి కార్యక్రమాలు నిత్యం క్రమం తప్పకుండా ప్రతి ఒక్కరూ చేపట్టాలని సూచించారు. ప్రసవ సమయంలో మహిళలు అత్యవసర సమయంలో ప్రయివేటు వైద్యశాలలను ఆశ్రయించి సిజేరియన్ ద్వారా వైద్య సేవలు పొందితే వారికి ప్రభుత్వం ద్వారా వైద్య ఖర్చులు అందిస్తామన్నారు. అనంతరం సైకిల్ ర్యాలీ చేపట్టి కేన్సర్‌పై అవగాహన కల్పించారు. డాక్టర్ నవీన్‌కుమార్, సూపర్‌వైజర్ పందల కృష్ణయ్య తదితరులున్నారు.

సమయపాలన పాటించాలి



ప్రజాశక్తి-వరికుంటపాడు : మండలంలోని అంగన్‌వాడీ కార్యకర్తలు సమయపాలన పాటించి విధులకు హాజరు కావాలని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ షేక్ షాను తెలిపారు. మండల పరిధిలోని తిమ్మారెడ్డిపల్లి సెక్టార్ పరిధిలో వెంగమాంబపురం, వేంపాడు, వేంపాడు ఎస్‌సి అంగన్‌వాడీ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రంలోని పలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా గర్భిణులు, బాలింతలు, చిన్నారులు, అంగన్‌వాడీ కేంద్రంలో అందించే పౌష్టికాహారాన్ని తినాలని సూచించారు. గర్భిణులు సమయానికి వైద్య పరీక్షలు చేయించుకొని సంబంధిత వైద్యుల సూచనల మేరకు నడుచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త వెంగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ఫలసరుకులు వితరణ

ప్రజాశక్తి-బిట్రగుంట : కాండ్ర సతీష్ నాయుడు యువసేనం ఛైర్మన్ కాండ్ర సతీష్ ఆదరణ కేంద్రానికి రూ.15వేల విలువ చేసే నిత్యావసర వస్తువులు, పండ్లు, వితరణగా అందజేస్తున్నారని ఆదరణ కేంద్రం డైరెక్టర్ డాక్టర్ సింహాద్రిరావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండుసంవత్సరాల కాలంగా ఇచ్చిన హామీ ప్రకారం క్రమం తప్పకుండా నిత్యావసర వస్తువులు అందజేస్తున్నారని తెలిపారు. ప్రతినెలా 1వ తేదీ తాము అడుగకుండానే సహాయం చేసే వ్యక్తికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో సాదనాల దామోదర్, గిరిజన జాగృతి వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాపట్ల వెంకటపతి, కనకయ్య పాల్గొన్నారు.

నెల్లూరు బైపాస్‌ను అప్‌గ్రేడ్ చేయాలి



ప్రజాశక్తి-నెల్లూరు : ప్రస్తుతం ఉన్న జాతీయ రహదారి-16 (ఎహెచ్ 45)ను 4 లైన్ల నుండి 6 లైన్లుగా కోవూరు నుండి నెల్లూరు సిటీ పరిమితుల వరకు అంటే నెల్లూరు బైపాస్ సెక్షన్ (17 కిలోమీటర్ల) వరకు అప్‌గ్రేడ్ చేయాలని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కోరారు. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అభ్యర్థన మేరకు నితిన్‌గడ్కరీ తన లేఖ ద్వారా, విషయం పరిశీలించినట్లు, దానికి సంబంధించి తనలేఖ ద్వారా ఈ వివరాలు పేర్కొన్నారు.

అధికారులకు కానరాని ఫ్లెక్సీలు



ప్రజాశక్తి-బిట్రగుంట : ఎంఎల్‌సి ఎన్నికల సందర్భంగా ఎన్నికల నిబంధన ఉన్నప్పటికీ బోగోలు బజార్ సెంటర్ ఇస్కపాలెం సెంటర్‌లో అన్ని రాజకీయ పార్టీల ఫ్లెక్సీలు అధికారులకు కనిపించడం లేదా అని ప్రజలు వాపోతున్నారు. బోగోలు పెద్దబజార్ సెంటర్ నుండి ఇస్కపాలెం బజార్ సెంటర్ వరకు ఎక్కడ చూసినా రాజకీయ నాయకుల ఫ్లెక్సీలు ఎన్నికల నిబంధనకు వ్యతిరేకంగా ఉన్న అధికారులు పట్టించుకోకపోవడం లేదని ప్రజలు మండిపడుతున్నారు.

నిత్యావసరాలు, నగదు వితరణ



ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణవాసులు నల్లపురెడ్డి సాయిసౌమ్యరెడ్డి - ప్రవీణ్ దంపతులు కుమార్తె చిన్నారి బేబీ హన్విక మైరా, మొదటి పుట్టిన రోజు సందర్భంగా మంగళవారం పలువురికి నిత్యావసరాలు, నగదు వితరణను అందజేశారు. కావలి పట్టణం కొత్త శివాలయం వెనకాల నివాసం ఉంటూ ప్రమాదానికి గురై, మంచానికే పరిమితమైన ఆటో డ్రైవర్ శ్రీనుకి, అలాగే ముసునూరు గిరిజన కాలనీలో ఉంటున్న పుట్టుదివ్యాంగులు అంకమ్మరావు, శ్రీనులకు సంయుక్త సేవాసంస్థ ద్వారా నెలకు సరిపడా నిత్యావసర సరుకులు, బియ్యం, మందుల ఖర్చులకై రూ.1000 నగదును సంస్థ అధ్యక్షుడు సురేంద్ర ద్వారా అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర మాట్లాడుతూ నేటి దాతలు నల్లపురెడ్డి సాయిసౌమ్యరెడ్డి-ప్రవీణ్ దంపతులు, వారి కుమార్తె హాన్విక మైర మొదటి పుట్టినరోజు సందర్భంగా నిరుపేద వికలాంగులకు నెలకు సరిపడా నిత్యావసరకులు అందజేయడం సంతోషంగా ఉందని తెలిపారు.

గుర్తుతెలియని వృద్ధురాలు మృతి

ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్ : ఆత్మకూరు చెరువులో గుర్తుతెలియని వృద్ధురాలు మృతి చెందినట్లు ఎస్ఐ శివశంకర్ రావు తెలిపారు. మంగళవారం ఆత్మకూరు చెరువులో సుమారు 50 నుండి 60 ఏళ్ల కలిగిన వృద్ధురాలి మృతదేహం స్థానికులు పోలీసులకు సమాచారం అందజేశారు. ఎస్ఐ సిబ్బందితో కలిసి ఘటన స్థలానికి వచ్చి మృతదేహాన్ని పరిశీలించారు. ఆమె ఎర్ర చీర, ఎర్ర రవిక, ప్యారగన్ చెప్పులు ఉన్నాయని, ఇప్పటివరకు ఆమె వివరాలు తెలియలేదన్నారు. ఆమే ఆత్మహత్యకు పాల్పడినట్లు, చెరువులో రెండు రోజుల క్రితం పడి ఉన్నట్లు భావిస్తున్నారు.

పేకాట స్థావరంపై దాడులు

ప్రజాశక్తి-కోవూరు : పేకాట స్థావరంపై సెబ్ పోలీసులు మెరుపు దాడి నిర్వహించారు. పోలీసుల సమాచారం మేరకు.. మండల పరిధిలోని పాటూరు పొలాల్లో పేకాట నిర్వహిస్తున్నట్లు పోలీసులు సమాచారం అందుకున్నారు. ఎస్ఇబి జెడి శ్రీలక్ష్మి ఆదేశాల మేరకు కృష్ణకిషోర్ రెడ్డి పర్యవేక్షణలో నెల్లూరు జెడి టీం ఎస్ఐ బాలకృష్ణ తన బందంతో కలిసి దాడులు నిర్వహించారు. 14 మంది నిర్వాహకులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి రూ.95 వేల నగదును,11 మొబైల్ ఫోన్లను, 9 మోటర్ బైక్‌లను స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడుల్లో సిఐ నరహరి, ఎస్ఐ శ్రీనివాస్, కానిస్టేబుల్ సురేష్, వాసు, హరి, విజయ్, పౌల్, శ్రీనివాసులు, మస్తానయ్య, వివి రాజు, ఎంఆర్ కె రాజు, సుమతి, తులసి తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : మండలంలోని చిరమనలో ఉన్న శ్రీ కామాక్షిదేవి సమేత చంద్రమౌళేశ్వర స్వామి దేవాలయంలో మంగళవారం శ్రీ చక్ర చర విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు ఘనంగా ప్రారంభించారు. శ్రీ చక్ర చర ప్రతిష్ట నిర్వాహకులు ఎం.వజ్రమ్మ, నాగిరెడ్డి వెంకటేశ్వర్లు శ్రీలక్ష్మి దంపతుల చేతుల మీదుగా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

'డిబిఎస్' వ్యవస్థాపక దినోత్సవం

ప్రజాశక్తి-కావలి

మదద్దారుపాడులోని డి.బి.ఎస్. ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం కళాశాల 14 వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా కళాశాల కరెస్పాండెంట్ దామిశెట్టి సుధీర్‌నాయుడు కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. నేటి కాలుష్య వాతావరణంలో "పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరీ బాధ్యత" అని తెలియజేస్తూ మొక్కల నాటే ఆవశ్యకతను తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాల స్థాపించి 14 సంవత్సరాలు పూర్తి చేసుకొని 15వ సంవత్సరంలోకి అడుగుపెట్టబోతున్నామని ఈ సందర్భాన్ని పురస్కరించుకొని మొక్కలు నాటి, పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులు తమ బాధ్యతను తెలియజేశామన్నారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ డాక్టర్ దామిశెట్టి బాలసురేష్ బాబు మాట్లాడుతూ పచ్చని మొక్కలు సంజీవని వంటివన్నారు. పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత అన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.వి.రావు మాట్లాడుతూ మొక్కలు కాలుష్య వాతవరణాన్ని రూపుమాపి మనుషుల జీవన ప్రమాణాన్ని పెంచుతాయని విశ్లేషించారు. కార్యక్రమంలో కళాశాల పరిపాలన అధికారి జి.రమేష్ బాబు, అన్ని విభాగాల అధిపతులు, అధ్యాపకులు, అధ్యాపరకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న అధ్యాపకులు

చైల్డ్ హోమ్‌కు బాలిక అప్పగింత



ప్రజాశక్తి-ఎఎస్‌పేట

చిరమన గ్రామంలో తిరుగుతున్న బాలికను ఐసిడిఎస్ సూపర్‌వైజర్ స్వర్ణ నిర్మల మంగళవారం చైల్డ్ హోమ్‌కు అప్పగించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిరమాన అంగన్‌వాడీ టీచర్లు కామాక్షి, పద్మావతిలకు అందజేసినట్లు తెలిపారు. బుజ్జమ్మ అనే 14 ఏళ్ల బాలికను ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ముందు హాజరు పరచగా చైల్డ్ హోమ్‌కు అప్పగించమని ఆదేశించారని తెలిపారు.

పంట నమోదు చేసుకోవాలి

ప్రజాశక్తి-అల్లూరు

వ్యవసాయ రైతులు తప్పనిసరిగా పంట నమోదు చేసుకోవాలని తహశీల్దార్ శ్రీరామకృష్ణ, వ్యవసాయ అధికారి వేణుగోపాలరావు వెల్లడించారు. మంగళవారం మండల కేంద్రం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో విఆర్‌ఒలు, విఎఒలతో విస్తృత సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పండించిన ధాన్యాన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలలో విక్రయించాలంటే ఆయా రైతు భరోసా కేంద్రాలలో ఈ క్రాప్ నమోదు చేసుకోవాలన్నారు. పోక్రిమెంట్ల ద్వారా ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలో అమ్ముకోవచ్చని తెలియజేశారు. అంతేకాకుండా వ్యవసాయానికి సంబంధించిన పలు సబ్సిడీలు పొందవచ్చునని వివరించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ చెంచయ్య, సీనియర్ అసిస్టెంట్ సుధీర్, సర్వేయర్ అనూప్, పలువురు విఆర్‌ఒలు, విఎఒలు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న వ్యవసాయ అధికారి

ఎన్నికల నిర్వహణకు సహకరించాలి

- అధికారులు, రాజకీయ నాయకులతో ఆర్‌డిఒ సమావేశం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

మార్చి 13న జరగనున్న తూర్పు రాయల సీమ, పట్టభద్రుల ఉపాధ్యాయుల ఎంఎల్‌సి ఎన్నికల ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని, అధికారులు ఎన్నికల నిర్వహణ బాధ్యతగా నిర్వహించాలని ఆత్మకూరు ఆర్‌డిఒ ఎస్.కరుణ కుమారి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఆర్‌డిఒ కార్యాలయంలో డివిజన్ పరిధిలోని తహశీల్దార్లు, ఎంపిడిఒలతో అన్ని పార్టీల రాజకీయ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎంఎల్‌సి ఎన్నికల సందర్భంగా ఎన్నికల కోడ్ అమలులో ఉంటుందని, 16వ తేదీ నుంచి నోటిఫికేషన్ ప్రారంభమవుతుందని 23వ తేదీ లోపు నామినేషన్లు దాఖలు చేసుకోవొచ్చని తెలిపారు. 24వ తేదీ స్క్రూటనీ జరుగుతుందని 27వ తేదీ విత్‌డ్రాలు చేసేందుకు అవకాశాలు ఉంటాయన్నారు. అలాగే మార్చి 13వ తేదీ ఎంఎల్‌సి ఎన్నికలు నిర్వహించినట్లు ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఎన్నికల పోలింగ్ నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఆయా మండలాల ఎంపిడిఒలు ఆధ్వర్యంలో మండల టీమ్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు 24 గంటల విధుల్లో ఉండేలా సిబ్బంది అలర్ట్‌గా ఉండాలని సూచించారు. ప్రభుత్వం తరఫున ఎలాంటి టెండర్లు పిలవడం చేయకూడదని, ఎలాంటి సమావేశాలకు అధికారులు పాల్గొనకూడదని సూచించారు. నగదు, మద్యం సరఫరా లాంటివి జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు. మండల అధికారులు పోలింగ్ కేంద్రాలను పరిశీలించి సెన్సిటివ్, హై పవర్ సెన్సిటివ్లను గుర్తించి ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. రాజకీయ నాయకులు పారదర్శకంగా ఎన్నికలు జరిగేందుకు సిబ్బందికి సహకరించాలని సూచించారు. ఎన్నికల సిబ్బందికి మూడు విడతలుగా ప్రత్యక్ష ఇవ్వనున్నట్లు తెలిపారు. ఏదైనా అనుమానం వచ్చిన ఓటును గుర్తిస్తే గుర్తిస్తే ప్రత్యేక ఫారం పూర్తిచేసి చాలెంజ్ ఓటుగా వేయించాలని ఓటరు జాబితాలో ఉండే వారిని ఓటు వేయకుండా వెనక్కి పంపరాదని సూచించారు. ఎన్నికల ప్రచారం ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకే ఎన్నికల ప్రచారం నిర్వహించాలని తెలియజేశారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు కొండ వెంకటేశ్వర్లు, నోటి వినయ్‌కుమార్ రెడ్డి, టిడిపి నాయకులు తుమ్మల చంద్రరెడ్డి, బిఎస్‌పి నాయకులు నంద ఓబులేసు, కాంగ్రెస్ నాయకులు వి.నాగరాజు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఆర్‌డిఒ కరుణకుమారి


ప్రచారం నిర్వహిస్తున్న ప్రజాసంఘాల నాయకులు

పిడిఎఫ్ అభ్యర్థుల గెలుపునకు ప్రచారం

ప్రజాశక్తి-కావలి

పిడిఎఫ్ ఎంఎల్‌సి అభ్యర్థుల గెలుపునకు స్థానిక రైల్వే క్వార్టర్స్ ప్రాంతంలో సిఐటియు, డివైఎఫ్ఐ, ఆధ్వర్యంలో మంగళవారం ప్రచారం నిర్వహించా రు. అనంతరం పిడిఎఫ్ తరపున పట్టభద్రుల ఎంఎల్‌సిగా పోటీ చేస్తున్న మీగడ వెంకటేశ్వరరెడ్డికి, ఉపాధ్యాయ ఎంఎల్‌సి అభ్యర్థిగా పోటీ చేస్తున్న పొక్కిరెడ్డి బాబురెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటువేసి గెలిపించాలని ఓటర్లను కలిసి కోరారు. కార్యక్ర మంలో నాయకులు పసుపులేటి పెంచలయ్య, బోగిశెట్టి కిష్టయ్య, కె చెన్నయ్య, సిఐటియు పట్టణ కార్యదర్శి వై.కృష్ణమోహన్, డివైఎఫ్ఐ నాయకులు పసుపులేటి పెంచలనరసింహం, తదితరులున్నారు.



జె.బి. కళాశాలలో సదస్సు

ప్రజాశక్తి-కావలి

"మానవత నైతికత" ఉద్యమంలో భాగంగా మంగళవారం జేబీ జూనియర్ కాలేజీలో సదస్సును నిరంహించారు. ఈ మేరకు పలువురు వక్తలు విద్యార్థులకు "మానవ విలువల" గురించి వివరించారు. కార్యక్రమంలో విశ్రాంత ప్రధానోపాధ్యాయురాలు చాకలకొండ శారద, మహబూబ్ బాషా, రిజ్వన్, జమా తే ఇస్లామి హింద్, సభ్యులు చాంద్ బాషా, కరీంబాషా, హజరత్, ఖాసిం, నూర్జహాన్, బుష్ర, రిజ్వానా, జిల్లా మహిళా బాధ్యులు ఫాతిమా పాల్గొన్నారు.

సబ్ రిజిస్ట్రార్ రమేష్ సస్పెన్షన్

ప్రజాశక్తి-ఉదయగిరి

ఉదయగిరి ఇన్‌ఛార్జి సబ్ రిజిస్ట్రార్‌గా విధులు నిర్వహిస్తున్న ఎస్.వెంకట రమేష్‌ను జిల్లా రిజిస్ట్రేషన్ శాఖ ఐజి సస్పెండ్ చేస్తున్నట్లు కార్యాలయ సిబ్బంది పేర్కొన్నారు. ఈ సందర్భంగా సిబ్బంది మాట్లాడుతూ సీతారాంపురంలోనే సర్వేనెంబర్ 1లో 10 ఎకరాల ప్రభుత్వ భూమిని కోర్టు ఆదేశాలను అడ్డుపెట్టుకొని డాక్యుమెంట్ నెంబర్ 2473/2022 ద్వారా అక్రమంగా రిజిస్ట్రేషన్ చేశారని సదురు భూమిని అక్రమదారులను న్యాయస్థానాన్ని తప్పుదోవ పట్టించి రిజిస్ట్రేషన్ చేయించారని సస్పెండ్ చేశారన్నారు. మంగళవారం కార్యాలయ సిబ్బంది స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ ప్రకారం అన్ని విధాల పరిశీలించి రిజిస్ట్రేషన్ చేశారని దీనిపై జిల్లా ఉన్నత అధికారులకు తెలియచేయడానికి రిజిస్ట్రార్ వెళ్లి ఉన్నారని రెండు రోజుల్లో తిరిగి విధులకు హాజరవుతారని సిబ్బంది ధీమా వ్యక్తం చేశారు.

ట్యాబ్‌లను ఉపయోగించాలి

ప్రజాశక్తి-ఉదయగిరి

విద్యార్థులందరూ బైజుస్ ట్యాబ్‌లు ఉపయోగించే విధంగా ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు బాధ్యత తీసుకోవాలని ఎంఇఒ షేక్ మస్తాన్ వలీ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను ఆయన సందర్శించి మాట్లాడుతూ 8వ తరగతి విద్యార్థులకు ప్రభుత్వం అందించిన బైజూస్ ట్యాబ్‌లను విద్యార్థులు వినియోగిస్తున్నారా లేదా అనే విషయంపై పరిశీలించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ గౌస్‌బాషా, ఉపాధ్యాయులు సిఆర్‌పి పాల్గొన్నారు.

బస్సు సమస్యను పరిష్కరించాలి

ప్రజాశక్తి-వరికుంటపాడు


విద్యార్థులు ప్రధానంగా ఎదుర్కొంటున్న బస్సు సౌకర్యం సమస్యను పరిష్కరించాలని విద్యార్థులు తల్లిదండ్రులు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ పెద్దిరెడ్డిపల్లి జెడ్‌పి పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు దూర ప్రాంతాల నుండి ప్రతిరోజు ఆర్‌టిసి బస్సులో వస్తున్నారని తెలిపారు. ధర్మవరం, కోటాయిపల్లి, సాత్వారిపల్లి, ఆర్లపడియా, ఆయా గ్రామాల నుండి సమయపాలన లేకుండా ఆర్‌టిసి బస్‌లో స్కూల్ నుండి ఇంటికి వస్తున్నారన్నారు. తమ పిల్లలను సమయానికి ఇంటికి పంపించాలని తల్లిదండ్రులు మంగళవారం ప్రధానోపాధ్యాయుడు ఎల్‌వి నారాయణను నిలదీసి ఆందోళన వ్యక్తం చేశారు. ఆర్‌టిసి బస్ సరైన సమయానికి రాక, ఉదయం అల్పాహారం తీసుకోక, కళ్లు తిరిగి పడి పోతూ పిల్లలు చాలా ఇబ్బంది పడుతున్నారని తెలియజేశారు. ప్రధానోపాధ్యాయుడు స్పందిస్తూ సమస్యపై ఆర్‌టిసి డిపో మేనేజర్‌ను అడిగానని, ఆయన నుండి ఎటువంటి స్పందన లేదని తెలిపారు. ఉన్నతాధికారులు ఈ సమస్యను పరిష్కరించి, విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని కోరారు.


సమస్యను తెలుపుతున్న విద్యార్థుల తల్లులు

పలుచోట్ల 'ఇదేమి ఖర్మ మనరాష్ట్రానికి'

ప్రజాశక్తి-సీతారామపురం : రాజధాని లేని రాష్ట్రంగా దేశంలో ఆంధ్రప్రదేశ్‌ను వైసిపి ప్రభుత్వం నిలిపిందని, ఎపిని చూసి ప్రపంచమంతా నవ్వుతున్నారని మండల టిడిపి కన్వీనర్ కప్పా ప్రభాకర్ రాజు పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని పబ్బులేటిపల్లి పంచాయతీలో ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి వైసిపి ప్రభుత్వం చేస్తున్న మోసాలను గురించి వివరిస్తూ కరపత్రాలను పంచారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నందమూరి తారక రామారావు ప్రజలకు గొప్ప సేవలు చేశారని ప్రస్తుతం జగన్‌కు ఓటు వేసి తప్పు చేశామని ప్రజలు బాధపడుతున్నారన్నారు. ఒక్కసారి అవకాశం అని రాష్ట్రాన్ని జగన్మోహన్ రెడ్డి భ్రష్టు పట్టించారని ప్రజలందరూ ఆలోచించి చంద్రబాబును గెలిపించుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎం.అదెయ్య, సీనియర్ నాయకులు నేలటూరి జాషువా, లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.





జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని గద్దె దించుదాం

ప్రజాశక్తి-అల్లూరు : రాష్ట్రంలో నియంతృత్వ పాలన సాగిస్తున్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని గద్దె దించడమే ప్రజలందరి ప్రధాన లక్ష్యమని టిడిపి సీనియర్ నాయకుల బీద గిరిధర్, నెల్లూరు నిరంజన్ రెడ్డి వెల్లడించారు. మంగళవారం మండలంలోని నార్తమోపూరు దళితవాడలో ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ప్రభుత్వంలో కరెంటు ఛార్జీలు, పెట్రోల్, డీజిల్, నిత్యావసర వస్తువులు బాదుడే బాదుడంటూ చలోక్తులు విసిరారు. పరిపాలన చేతగాక ప్రజలపై అధిక పనులు వేస్తూ నిలువు దోపిడీ చేస్తున్నారని ఎద్దేవా చేశారు. పలువురు మహిళలు మాట్లాడుతూ నార్త్‌మోపూరు గ్రామాన్ని అల్లూరు నగర పంచాయతీలో విలీనం చేయడం కారణంగా పూర్తిగా ఉపాధి హామీ పనులు కోల్పోయామని అనేతల ముందు బోరున విలపించారు. అంతేకాకుండా 6 మాసాలకోసారి ఇంటి పన్నులు చెల్లించాలంటూ తీవ్ర ఒత్తిడి తెస్తున్నారని వారికి విన్నవించారు. విడవలూరు దశరథ రామిరెడ్డి, రామిశెట్టి కృష్ణచైతన్య, అరగల రమణయ్య, కావలి కృష్ణ ఉన్నారు.

ప్రజాశక్తి విడవలూరు : మండల టిడిపి క్లస్టర్ యూనిట్ బూత్ కన్వీనర్ల సమావేశం మంగళవారం ముఖ్య నాయకులతో జరిగిన ఈ సమావేశంలో కోవూరు మాజీ ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జి పోలంరెడ్డి దినేష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య ఉద్యోగాలు లేక విరిగిపోయిందని నిత్యావసరాలు పేద మధ్యతరగతి ప్రజలు కొనుగోలు చేసే పరిస్థితులు లేవని యువత తిరగబడ్డం ఖాయమని వ్యాఖ్యానించారు.



ప్రజాశక్తి-బిట్రగుంట : మంగమూరు పంచాయతీ సాంబశివపురం గ్రామంలో టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బనాయుడు ఆధ్వర్యంలో ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని 25వ రోజు నిర్వహించారు. నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి తిరిగి ఇదేం కర్మ రాష్ట్రానికి కరపత్రాలు, క్యాలెండర్లు పంచిపెట్టారు. వైసిపి అధికారంలోకి వచ్చాక అభివృద్ధి గురించి పట్టించుకోలేదని స్థానికులు వాపోయారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి లేల్లపల్లి సుధీర్ బాబు, పార్టీ ముఖ్య నాయకులు యన్నాబత్తిన వెంకటేశ్వర్లు, వై శ్రీహరి, బ్రహ్మయ్య, సోమయ్య, పుట్ట సుబ్బారావు, గద్దె కొండయ్య, శేఖరు, శ్రీనివాసుల రెడ్డి, వంటేరు మాల్యాద్రి, బ్రహ్మయ్య, హరి, శ్రీనాథ్, పంది శీను, నిమ్మల యానాది, గుడిపల్లి రాధాకృష్ణయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

'ఇంటింటికి రేషన్'కు తూట్లు

ప్రజాశక్తి:- వరికుంటపాడు : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా ఇంటింటికి రేషన్ బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించి ప్రజలకు అందిస్తుంటే ఆ పంపిణీకి అడుగడుగునా రేషన్ పంపిణీ దారులు తూట్లు పొడుస్తున్నారు. మండల పరిధిలోని పెద్దిరెడ్డిపల్లి, ఇరువురు, వరికుంటపాడు తదితర గ్రామాల్లో ఇంటింటికి పంపిణీ చేయాల్సిన రేషన్ బియ్యం ఎవరూ లేని సమయంలో ఒకచోట ఆపుకొని ఇచ్చి పోతున్నారని ఆయా గ్రామస్తులు ఆవేదనను వ్యక్తంచేస్తున్నారు. ఒక నెలలో ఎంతోమంది నిరుపేదలు రేషన్ బియ్యం అందక అవస్థలు పడుతున్నామని తెలియజేస్తున్నారు. వాలంటీర్లు ఇంటింటికి వెళ్లి 50 ఇళ్లకు రేషన్ పంపిణీ చేస్తారని ముందస్తు సమాచారం అందించాల్సి ఉండగా, ఎటువంటి సమాచారం లేకుండా ఎప్పుడు వస్తారో.. ఎప్పుడు పోతారో.. తెలియక రేషన్ లబ్ధిదారులు అయోమయంలో పడుతున్నట్లు పేర్కొంటున్నారు. ఏదేమైనానో రేషన్ పంపిణీ విధానంలో ముఖ్యమంత్రి ఆశయాలు నెరవేరతాయో లేదో వేచి చూడాల్సి ఉంది.

ఆకట్టుకున్న శివలింగాల దర్శనం

ప్రజాశక్తి-అల్లూరు : మండల కేంద్రం స్థానిక ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయంలో మంగళవారం రాత్రి శివలింగాల దివ్య దర్శనం భక్తులను ఆకట్టుకుంది. ఈ సందర్భంగా బ్రహ్మకుమారి సుమలత మాట్లాడుతూ శివరాత్రి మహోత్సవాల్లో భాగంగా 5 రోజులపాటు నిర్వహిస్తున్నామన్నారు. అందులో భాగంగా భక్తుల కోసం 108 శివలింగాలను ఏర్పాటు చేయగా భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేపట్టామని వివరించారు. తదుపరి నాట్యాన్ని ప్రదర్శించగా భక్తులు ఆసక్తిగా తిలకించారు. కార్యక్రమంలో అల్లూరు నగర పంచాయతీ కమిషనర్ ఫణి కుమార్, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు కొప్పు శ్రీనివాసులు, వైసిపి నాయకులు నీలం సాయికుమార్, డిఎస్ఆర్ ట్రస్ట్ నిర్వాహకులు దేవిరెడ్డి దశరథ రామిరెడ్డి, కెనరా బ్యాంక్ మేనేజర్ సందీప్ రెడ్డి, సిద్ధా రామకృష్ణ, మేడ శ్రీనివాసుల రెడ్డి తదితరులు ఉన్నారు.

